## 81. ఆఖరి ప్రయాణం

రాజమండ్రి నించి వైజాగ్ వైపు వెళ్ళే ఆఖరి రైలుకి టిక్కెట్లిస్తున్నారు. దాని ముందు చాంతాడంత క్యూ వుంది. బుకింగ్ క్లర్క్ ఎంత వేగంగా టిక్కెట్లు ఇస్తున్నా క్యూలో వెనక వున్న వారికి తృప్తిగా లేదు. రైలొచ్చే లోగా తమకి టిక్కెట్ దొరకదేమోనన్న భయంతో కొందరు బుకింగ్ క్లర్క్‌ని తొందర పెట్టసాగారు. ఇంకొందరు అసహనంగా అతని మీద వ్యక్తి గత కామెంట్స్ చేయసాగారు.

"రాత్రిది ఇంకా దిగినట్లు లేదు."

"కాదు. భార్యతో గొడవ పడి వచ్చివుంటాడు."

"కళ్ళకి ఆపరేషన్ చేయించుకుంటే మంచిది."

ఆ కామెంట్స్ అన్నీ అతని చెవుల్లో పడుతూనే వున్నాయి.అయితే ఆ క్లర్క్ వాళ్ళతో పోట్లాటకి దిగక చిరునవ్వుతో తన పనిని తను చేసుకుపోతున్నాడు.

క్యూలోని ఒకరు అతని తీరు గమనించి కొద్దిగా ఆశ్చర్యపోయాడు. తనవంతు రాగానే అతను టిక్కెట్ తీసుకుని ఆ బుకింగ్ క్లర్క్‌ని అడగాడు.

" వాళ్ళనే మాటలు మీకు వినబడటం లేదా?"

"ఎందుకు వినబడటం లేదు?" అదే ప్రశాంతతో చెప్పాడతను.

"మరి అంత శాంతంగా ఎలా వుండగలుగుతున్నారు?"

"నేను నా నోటితో వాళ్ళందరిలా పాపం చేయదలచు కోలేదు. మీ అందరికి ఈ ప్రయాణం ముఖ్యం కాని నాకు నా చివరి ప్రయాణం ముఖ్యం. ఆ ప్రయాణానంతరం కొన్ని చోట్లకి కేవలం మంచివాళ్ళనే అనుమతిస్తారు." చెప్పాడా బుకింగ్ క్లర్క్.

(శుభం)

-: ఓం లోకాః సమస్తాః సుఖినో భవంతు :-

ఓం శాంతి శాంతి శాంతిః

* * * * *

కథా నిలయం
6039
శ్రీకాకుళం